క్లుప్తంగా

కరీంనగర్ సీపీకి ఫిర్యాదు

జమ్మికుంట: ఇంటి నిర్మాణానికి డబ్బులు అడిగారని జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో గూడెపు వంశీకృష్ణ నిరాధారమైన ఫిర్యాదు చేశాడని, విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని హౌజింగ్‌బోర్డు కాలనీకి చెందిన మాజీ వార్డు సభ్యుడు తూడి రవిచందర్‌బాబు, ప్రైవేటు లెక్చరర్ జగదీశ్‌నారాయణ(వేముల జగన్) కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభిషేక్ మహంతికి గురువారం వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. కాలనీలో కొన్ని రోజులుగా అక్రమ నిర్మాణాలపై రవిచందర్‌బాబు, జగదీశ్ నారాయణ పలు మార్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల నేపథ్యంలో వంశీకృష్ణ ఎలాంటి ఆధారాలు లేకుండా సీఐ రమేశ్‌కు ఫిర్యాదు చేయగా ఇద్దరిపై కేసు నమోదు చేశాడని సీపీకి తెలిపారు. అసత్య ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న వంశీకృష్ణపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా హుజూరాబాద్ డివిజన్ ఏసీపీ జీవన్‌రెడ్డి విచారణ చేయాలని సీపీ ఆదేశించినట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికను అడ్డుకోవద్దు

హుజూరాబాద్: తెలంగాణ ఉద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చిన ప్రొఫెసర్ కోదండరాం సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీగా ఎన్నుకుంటే బీఆర్ఎస్ నాయకలు అడ్డుకోవడం సరికాదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సొల్లుబాబు గురువారం ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా పోయిందని, పార్టీ మారిన నాయకులకు పెద్దపీట వేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు సముచిత స్థానం ఇస్తుందని పేర్కొన్నారు.

రేపు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

గంగాధర: మండలంలోని మధురానగర్ వీపీఎస్ గార్డెన్‌లో ఈ నెల 3న చొప్పదండి నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నామని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జీ సుంకె రవిశంకర్ ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, తప్పకుండా రావాలని, సమావేశానికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరవుతారని తెలిపారు.

గంజాయి విక్రేతల అరెస్టు

హుజూరాబాద్: పట్టణంలో గంజాయి విక్రయిస్తున్నవారిని అరెస్టు చేసినట్లు టౌన్ సీఐ రమేశ్ బుధవారం తెలిపారు. కొద్ది రోజులుగా కూలీలు, విద్యార్థులకు గంజాయిని విక్రయిస్తున్నారనే సమాచారంతో నిఘా పెట్టగా గురువారం జమ్మికుంట వైపు బైక్‌పై ముగ్గురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా వెంబండించి పట్టుకున్నామని, ముగ్గురుని అదుపులోకి తీసుకొని విచారించగా ఆంధ్రప్రదేశ్‌లోని అరకు నుంచి గంజాయిని తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు తెలిపారని, వారి నుంచి ఐదువందల అరవై గ్రాముల గంజాయి, బైక్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని వివరించారు.

రెడ్డి రైతు సంఘం అధ్యక్షుడిగా చంద్రారెడ్డి

చొప్పదండి: పట్టణంలోని విజయానగర్ రెడ్డి రైతు సంఘం అధ్యక్షుడిగా గుర్రం చంద్రారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా ఉస్కె రాజశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లుగా గుర్రం శంభులింగారెడ్డి, తిరుపతిరెడ్డి, జగన్నాథరెడ్డి, యాళ్ల మధుసూదన్‌రెడ్డి, క్లోం తిరుపతిరెడ్డి, మరిమడ్ల నారాయణ, గడ్డం రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికయ్యారు.

ఆలయ అభివృద్ధికి రూ. 40 లక్షలు కేటాయింపు

గన్నేరువరం: మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో పురాతన శ్రీరంగానాయక స్వామి దేవాలయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.40 లక్షలు కేటాయించినట్లు ఎమ్మెల్యే కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆలయ కమిటీ సభ్యులు మ్యాచింగ్ గ్రాంట్ కింద రూ.10 లక్షలు చెల్లించగా, ఎండోమెంట్‌శాఖ సీజీఫ్ కింద రూ.40 లక్షలు మంజూరు చేసిందని ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిధుల మంజూరు చేసినందుకు దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

పరామర్శ



చొప్పదండి: టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సత్తు మల్లేశం తండ్రి ఇటీవల మృతిచెందారు. టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేన్నేని రోహిత్ రావు గురువారం కొలిమికుంటలోని మల్లేశం ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎర్ర శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, జేరిపోతుల వాసు, పంజాల స్వామిగౌడ్, నాగప్రసాద్, హరికృష్ణ, హృతిక్, హరీశ్‌గౌడ్, మనోహర్, బోనాల అశోక్, దినేశ్, కోటి, తదితరులు పాల్గొన్నారు.

తీరనున్న రైతుల కష్టాలు



రామడుగులో పూర్తయిన గోదాం నిర్మాణం



వెదిరలో పూర్తి కావస్తున్న గోదాం, వ్యాపార సముదాయ నిర్మాణం

- అందుబాటులోకి గోదాంలు, వ్యాపార సముదాయం
- రామడుగు, వెదిరలో రూ.73 లక్షలతో నిర్మాణం
- సుమారు వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యం
- ప్రారంభోత్సవానికి ముస్తాబు

రామడుగు: రైతుల కష్టాలు తీరనున్నాయి, సుమారు వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాంలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ఎరువులు, ఇతరమందులను ఉంచేందుకు రామడుగు వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రెండు గోదాంలను రూ.73 లక్షలకు పైగా నిధులతో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నాయి. సంఘం సభ్యులు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటూ ప్రారంభోత్సవాలకు సిద్ధం చేస్తున్నాయి. రెండు గోదాంలతో దాదాపు 14 గ్రామాల రైతులకు ఎరువులతో పాటు ఇతర వ్యవసాయ పరికరాలు అందుబాటులో లభ్యమవుతాయి. మండలంలోని రామడుగు, వెదిర గ్రామాల్లో వేర్వేరుగా ఐదువందల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉండే గోదాంలను సహకారం సంఘం నిర్మిస్తోంది. వీటిలో రైతులకు అవసరమైన ఎరువులను, విత్తనాలను, ఇతర రైతుల అవసరమైన పరికరాలను ఉంచుతారు. నాబార్డు, టెస్కాబ్, కేడీసీసీబీ ఆర్థిక సహకారంతో వీటిని నిర్మిస్తున్నారు. వెదిరలో పది గుంటల స్థలంలో గోదాంతో పాటు వ్యాపార సముదాయం నిర్మిస్తున్నారు. మండలంలోని 19 గ్రామాల పరిధిలోని 6,500 మంది సభ్యులతో రామడుగు సహకార సంఘం ఏటా 3,500 మంది రైతులకు అవసరమైన ఎరువులను, విత్తనాలను అందజేస్తోంది. గోదాంలు పూర్తయితే రైతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

త్వరలో ప్రారంభిస్తాం



రామడుగు, వెదిరలో గోదాంల నిర్మాణం పనులు పూర్తి కావస్తున్నాయి. వీటిలో ఎరువులతో పాటు రైతులకు అవసరమైన ఇతర వస్తువులను అందుబాటులో ఉంచుతాం. త్వరలో ప్రారంభిస్తాం.

–వెంకటేశ్వర్‌రావు,రామడుగు సింగిల్ విండో చైర్మన్

సౌకర్యంగా ఉంటుంది



వెదిరలో గోదాం, వ్యాపార సముదాయ నిర్మాణం పూర్తయితే రైతులకు మరింత సౌకర్యంగా ఉంటుంది. నిర్మాణం పూర్తయితే ఎప్పుడు రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచే అవకాశం ఉంటుంది.

– ఏరెడ్డి కొండారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్

సంతోషంగా ఉంది



రామడుగు సహకారం సంఘం గోదాంలు నిర్మించడం సంతోషంగా ఉంది. అవసరమైన ఎరువులు, ఇతర పరికరాలు అందుబాటులో దొరుకుతాయి. గోదాంల నిర్మాణంతో రైతులకు కష్టాలు తీరినట్టే.

– జూపాక మునీందర్, రైతు, కోరటపల్లి

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం



మండల కేంద్రంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం

రామడుగు: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. మండల కేంద్రంలో రూ.18 లక్షలతో నిర్మించిన సులభ్ కాంప్లెక్స్, వ్యాపార సముదాయం, వెలిచాలలో అంగన్‌వాడీ కేంద్ర భవనాలను ప్రారంభించారు. గోపాల్‌రావుపేటలో జీపీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు వెకటేశ్వర్‌రావు, మురళీకృష్ణారెడ్డి, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు శుక్రుద్దీన్, తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, సర్పంచ్‌లు సరోజనప్రభాకర్ రావు, సత్యప్రసన్న, ప్రమీల, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని స్కూల్లో చేర్పించిన ఎమ్మెల్యే

ఆర్థిక పరిస్థితి బాగాలేక చదువు మధ్యలోనే ఆపేసి పనులు చేసుకుంటున్న విద్యార్థి పైండ్ల ఈశ్వర్‌ను గురువారం పాఠశాలలో చేర్పించి ఎమ్మెల్యే మానవత్వం చాటుకున్నారు. మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన పైండ్ల గంగయ్య కుమారుడు పదోతరగతి మధ్యలో ఆపేశాడు. విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా విద్యార్థి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థిని పదో తరగతిలో చేర్పించారు. అధికారులు బడీడు పిల్లలు పాఠశాలలో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి ఆంజనేయులుగౌడ్, కోల రమేశ్, పురం రాజేశం, కిషన్ పలువురు పాల్గొన్నారు.

తపాలా సేవలు వినియోగించుకోవాలి



చెక్కులు అందజేస్తున్న ఏసీపీ జీవన్‌రెడ్డి

హుజూరాబాద్: తపాలా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి పోస్టల్ డివిజనల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని కార్యాలయంలో పీఎల్ఐ దినోత్సవం పురస్కరించుకొని తపాలాశాఖ సేవలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ అన్ని రకాల సేవలు అందిస్తుందని, జీవిత బీమా ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. పోస్టల్ బీమా తీసుకొని అకాల మృత్యువాత పడిన వారికి ఏసీపీ జీవన్‌రెడ్డితో కలిసి బీమా చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐపీబీపీ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, పెద్దపల్లి డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సునీల్, సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మోహన్, పోస్ట్ మాస్టర్ యు.మహేందర్,అమర్, వేణు, సందీప్, అనిల్, ఓదెలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జీపీ పాలకవర్గ సభ్యులకు సన్మానం



సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీపీ కవిత



పంజాల ప్రమీలను సన్మానిస్తున్న టీచర్లు



గాగిరెడ్డిపల్లిలో సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

చొప్పదండి: మండలంలోని కాట్నపల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులను గురువారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ లింగంపల్లి లావణ్య, ఉప సర్పంచ్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యుల పదవీ కాలం ముగిసిన సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ కట్టెకోల తార, లక్ష్మణ్, గ్యాజంగి రాములు, గుర్రాల సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, జీపీ సిబ్బందిని బీఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పృథ్వీరాజ్‌తో పాటు వార్డు సభ్యులకు జ్ఞాపికలు అందజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్, జడ్పీటీసీ శేఖర్, ఉపసర్పంచ్ నెల్లి మురళి పాల్గొన్నారు.

మానకొండూర్‌రూరల్: మండలంలోని వెల్ది సర్పంచ్ రుద్రవరం లక్ష్మిసాయికుమార్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. గత ఐదేళ్లలో ప్రజల సహకారం మర్చిపోలేనిదని, పదవి కాలం ముగిసినా ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ఎంపీటీసీ ప్రభాకర్, ఉపసర్పంచ్ రవీందర్, కార్యదర్శి సంపత్, వార్డుసభ్యులు ఇంద్రప్రసాద్, రమ, కుమార్, రాజయ్య పాల్గొన్నారు.

మానకొండూర్: గ్రామాల్లో అన్ని వర్గాలకు అనుకూలంగా పనిచేయడం అంటే సామాన్యమైన విషయం కాదని, గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన పంచాయతీ పాలకవర్గానికి చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీతశ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్ ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని గాగిరెడ్డిపల్లిలో జీపీ పాలకవర్గ ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యాకమిటీ మాజీ చైర్మన్, అంబేడ్కర్ యువజన సంఘం నాయకుడు మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం, ఉపసర్పంచ్ అన్నాడి మల్లికార్జున్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

రామడుగు: ఎంపీడీవో సమావేశహాల్‌లో ఎంపీపీ కలిగేటి కవితలక్ష్మణ్ ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచ్‌లను సన్మానించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఐదేళ్లు కష్టపడిన సర్పంచ్‌ల పాత్ర చాలా ఎనలేనిదని ఎంపీపీ అన్నారు. కార్యక్రమంలో రామడుగు సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్ రావు, రామడుగు వైస్ చైర్మన్ రాజగోపాల్‌గౌడ్, మాజీ ఎంపీపీ కిష్టారెడ్డి, ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో రాజశేఖర్‌రెడ్డి, గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. రామడుగు సర్పంచ్ పంజాల ప్రమీలజగన్మోహన్‌గౌడ్‌ను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మజ, పీడీ రమేశ్, టీచర్లు పాల్గొన్నారు.



గన్నేరువరం: సంపత్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

గన్నేరువరం: మండలంలోని మదాపూర్ మాజీ సర్పంచ్ కుమ్మరి సంపత్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఐదేళ్ల సేవలను కొనియాడారు. గంగాధర తిరుపతి, దేవసాని తిరుపతిరెడ్డి, నూనె శ్రీనివాస్‌రెడ్డి, గోకులకొండ రమణాచారి, గాజుల సాయికుమార్, గాజుల శివరామకృష్ణ, మార్గం మల్లేశం, గంగాధర అంజి, మాడుగుల కృష్ణారెడ్డి, క్లోం మల్లారెడ్డి పాల్గొన్నారు.

పంటల పరిశీలన



గన్నేరువరం: గన్నేరువరంతోపాటు గుండ్లపల్లి, హన్మాజీపల్లె గ్రామాల్లోని వరిపంటను గురువారం కేవీకే జమ్మికుంట సైంటిస్ట్ శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయశాఖ అధికారి కిరణ్మయి పరిశీలించారు. జింకులోపం, సల్ఫైడ్ దుష్ప్రభావం, మొగిపురుగు ఉధృతి గుర్తించి సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఈవోలు కీర్తి, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత



గన్నేరువరం: మండల కేంద్రానికి చెందిన యువకులు, క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి గురువారం రూ.పదివేల విలువ గల క్రికెట్ కిట్ అందజేశారు. క్రీడల్లో యువకులను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో కిట్లు అందజేస్తున్నామని, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, అనిల్, అజయ్, నవీన్, అభిలాశ్, దేశరాజ్ నవీన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

- **పోలీసుల అదుపులో యువకుడు**

శంకరపట్నం: మండలంలోని కాచాపూర్‌కు చెందిన మాతంగి ప్రశాంత్‌ను గురువారం సైబర్‌క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొద్దిరోజులక్రితం ప్రశాంత్ బ్యాంకు అకౌంట్‌లోకి డబ్బులు జమ కావడాన్ని రాచకొండ కమిషనరేట్ సైబర్ క్రైం పోలీసులు గుర్తించారు. ఆన్‌లైన్ మోసాలకు పాల్పడేవారు ప్రశాంత్ ఖాతాలోకి నగదు మళ్లించినట్లు గుర్తించి, ఆన్‌లైన్ మోసాలకు పాల్పడేవారితో సంబంధాలున్నాయా అనే కోణంలో విచారణ చేసేందుకు ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకున్నారు.

- **విద్యుత్ మోటారు చోరీ**

శంకరపట్నం: మండలంలోని గొల్లపల్లికి చెందిన తిరుపతి విద్యుత్ మోటార్‌ను చోరీ చేశారు. వ్యవసాయబావితోపాటు కెనాల్‌పై ఆధారపడి వరిసాగు చేస్తున్నాడు. గ్రామ శివారులో డీబీఎం 13 ఉప కాలువ నుంచి విద్యుత్ మోటారు ద్వారా పంటపొలాలకు నీరు అందిస్తున్నాడు. గురువారం తెల్లవారుజామున పొలం వద్దకు వెళ్లిచూడగా విద్యుత్ మోటారు కనిపించకపోవడంతో చోరీకి గురైందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

కరాటే విద్యార్థులకు సన్మానం



హుజూరాబాద్: హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో జనవరి 28న జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కరాటే మాస్టర్ జలీల్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను పెన్షనర్ల సంఘం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, కాంగ్రెస్ నాయకులు గురువారం శాలువాలతో సత్కారించారు. మాస్టర్ జలీల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నాయకులు మహ్మద్ ఖాలిద్ హుస్సేన్, మహమ్మద్ అలీమ్, తులసి లక్ష్మణమూర్తి, కొలిపాక సమ్మయ్య, సందీప్, ఉప్పు శ్రీనివాస్, న్యూ కాకతీయ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై తహసీల్దార్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జమ్మికుంట: మండలంలోని సైదాబాద్ గ్రామంలో పేదలకు పంపిణీ చేసిన 234 సర్వేనంబర్‌లోని ప్రభుత్వ భూమిలో ఇళ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని జమ్మికుంట జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్‌శ్యామ్, సైదాబాద్ మాజీ సర్పంచ్ పుప్పాల రాజారాం గురువారం తహసీల్దార్ రజనికి వినతిపత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో మూడు నెలల క్రితం భూ పత్రాలు అందజేశారని, కొన్ని కారణాల వల్ల భూ కేటాయింపు జాప్యం చేశారని తెలిపారు. లబ్ధిదారులు నిర్మాణాలు చేసుకునే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వినితి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజయ్య, వార్డు సభ్యులు అరవింద్, సతీశ్, మనోహర్, శాంత, లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పును గౌరవించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎరుకుల సంఘం రాష్ట్ర నాయకులు

హుజూరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం సామాజికవేత్త, బలహీనవర్గాల నాయకుడు కుర్ర సత్యనారాయణను ఎమ్మెల్సీగా ఎంపిక చేస్తే గవర్నర్ సాకులు చూపి అడ్డుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం సత్యనారాయణకు న్యాయం చేయాలని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు కోరారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సంగారెడ్డి ఎమ్మెల్యేగా చేసిన సేవలను గుర్తించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా తీర్మానించి గవర్నర్ వద్దకు ఆమోదం కోసం పంపితే రాజకీయ కోణంలో కావాలని తిరస్కరించడం బాధాకరమన్నారు. సత్యనారాయణకు లేని అర్హత ప్రొఫెసర్ కోదండరాంకు ఉన్న అర్హత ఏంటో కాంగ్రెస్ ప్రభుత్వం, గవర్నర్ తమిళిసై తెలపాలన్నారు. ప్రభుత్వం తీరు మార్చుకొని హైకోర్టు తీర్పును గౌరవించి సత్యనారాయణను ఎమ్మెల్సీగా నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కుమార్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, సంపత్, రేవెల్లి రాజమౌళి, సమ్మయ్య, రవి, తిరుపతి, లోకిని శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



అన్నారంలో గంగాదేవికి పూజలు

మానకొండూర్: మండలంలోని అన్నారంలో గురువారం గంగాదేవి బొమ్మలు తీయు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఎల్లమ్మ తల్లి ఆలయం ఆవరణలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో పోతర్ల కుటుంబ సభ్యులు గంగాదేవికి నైవేద్యం సమర్పించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అంజయ్య, సంపత్, కొండయ్య, ఎల్లయ్య, రాయమల్లు, సంతోష్, లక్ష్మి పాల్గొన్నారు.